తల్లిపాలు బిడ్డలకు అమృతం..

సోమన్‌గుర్తి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

పూడూరు, ఆగస్టు 2:అప్పుడే పుట్టిన బిడ్డ ఆరోగ్యానికి తల్లిపాలు ఇవ్వడం వల్లన గర్భాశయ, రొమ్ము క్యాన్సర్లు రావని అంగన్‌వాడీ టీచర్ అరుణాదేవి పేర్కొన్నారు. శుక్రవారం పూడూరు మండల పరిధిలోని సోమన్‌గుర్తి అంగన్‌వాడీ కేంద్రం– 2 లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి అమృతం వంటిదని తెలిపారు. గర్భిణి ప్రసవ అనంతరం రక్తస్రావం తగ్గడానికి పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. తల్లిపాల వల్ల పిల్లలు రక్తహీనత రాకుండా, వ్యాధి నిరోధక శక్తి పెరిగి బలంగా ఉంటారని తెలిపారు. తల్లిపాలతో పిల్లలకు నిమోనియా, విరేచనాలు రాకుండా అరికడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు ఉన్నారు.

స్వచ్ఛదనం -పచ్చదనం విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్డీవో శ్రీనివాస్

ధారూరు, ఆగస్టు 2: ఈ నెల ఐదు నుంచి నిర్వహించే స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వికారాబాద్ జిల్లా డీఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మహిళా సంఘ సభ్యులు, సీసీలు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి, కొత్త రుణాలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీఆర్డీవో సరోజ, డీపీఎంఎస్ లు రామ్మూర్తి, నర్సింహులు, శ్రీనివాస్, వీరయ్య, శ్రీనిధి, ఉదయ కుమారి, ధారూరు ఏపీఎం అంజయ్య, సీసీలు శ్రీశైలం, వెంకటయ్య, సిద్ధప్ప, పండరి, వీఏవోలు సిబ్బంది పాల్గొన్నారు.

రేగొండిలో ఉచిత దంతవైద్యశిబిరం

పెద్దేముల్, ఆగస్టు 2: మండల పరిధిలోని రేగొండి గ్రామంలో మాజీ సర్పంచ్ హైదర్ ఆధ్వర్యంలో శ్రీ సాయి డెంటల్ కళాశాల సౌజన్యంతో ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 53 మందికి పరీక్షలు చేశారు. క్రార్యక్రమంలో డాక్టర్లు షరీఫ్, శ్వేత, శ్రావ్య, రియా, నైలా, హుమేరా ఖానం, సారా, మెడికల్ క్యాంప్ పీఆర్వో రవీందర్ గౌడ్, సిబ్బంది అలవేలు యూసుఫ్ సుదర్శన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు సన్మానం

బొంరాస్‌పేట, ఆగస్టు 2 : దుద్యాల మండలంలోని ఈర్లపల్లి, సంట్రకుంటతండా గ్రామ పంచాయతీ కార్యదర్శులుగా పనిచేసి బదిలీపై వెళ్లిన ప్రభాకర్, నరేందర్‌లన శుక్రవారం ఈర్లపల్లిలో యువకులు, గ్రామస్థులు పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు గ్రామ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రవినాయక్, పెంటప్ప, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client namely **RACHEL SHULAMITE, PERUMALLAPALLI** (AADHAAR No.3426 8331 6579) W/o. WILSON DAVID RAJ GUTLA purchasing the Property bearing **PLOT No.106 & 107, Land Area Admeasuring 366 Sq. Yards,** in Sy.Nos.14 & 178, Situated at "MEKAVANAMPALLY VILLAGE", MOMINPET Mandal, VIKARABAD District, Telangana State from it's Legal Owner and peaceful Possessor namely **M/s. GREENMETRO INFRATECH & PROJECTS PVT.LTD. (CIN No.U70100TG2014PTC093161)** through it's authorized Person and my Client has also paid substantial sale consideration amount to the above said seller for purchase of above said property.

Any person/s or any organization is having any right, title, interest, claim, Road widening issues, FTL Land Issue, Assigned Land Issue or any other Govt. Side Issues, Prior Agreements, Token Advances, Civil Issues, Neighbour Issues, Family Issues, Charge or Demand or any type of other issues on the aforesaid Property may intimate their objections in writing with relevant documents to contact me in below mentioned address within **TEN (10)** DAYS from the date of this publication or else my client will proceed with sale transaction and also Registering the above said Property in my client favour at concerned Registration office, thereafter no claims of whatsoever nature shall not be entertained.

Sd/- **S.VENKAT RAO M.Com, LL.B.**
ADVOCATE.
Plot No.1, KONDAPUR "x" ROAD, SERILINGAMPALLY, HYDERABAD.
Cell: 9848247466.

నిరసనలకు ముందస్తు సమాచారం తప్పనిసరి

కొడంగల్, ఆగస్టు 2: పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో ఆయా పార్టీలు, ప్రజా సంఘాలు ఇతరులు ఎప్పుడైనా నిరసన వ్యక్తం చేయానుకుంటే ముందస్తుగా సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు. కూడలిలో ట్రాఫిక్ నిబంధనలను పాటించకుండా ప్రజా సమూహం ఏర్పడితే ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ముందస్తుగా అనుమతి తీసుకుంటే ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. నిరసన కార్యక్రమాల్లో అధికంగా సమూహం కావడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులే కాకుండా ఇతర సంఘటనలు జరిగే అవకాశం ఉందన్నారు. కాబట్టి నాయకులు, ప్రజా సంఘ నాయకులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client namely **Mrs. CH.MADHAVI REDDY** (AADHAAR No. 4048 5978 0241), W/o. DANIEL PREMASSIS GUDAPATI, purchasing the Property bearing **PLOT No. 12, Land Area Admeasuring 183 Sq.yards,** in Sy.Nos. 18 & 19, situated at **"MEKAVANAMPALLY VILLAGE",** MOMINPET Mandal, VIKARABAD District, Telangana State from it's Legal Owner and peaceful Possessor namely **M/s. GREENMETRO INFRATECH & PROJECTS PVT. LTD. (CIN No. U70100TG2014PTC093161)** through it's authorized Person and my Client has also paid substantial sale consideration amount to the above said seller for purchase of above said property.

Any person/s or any organization is having any right, title, interest, claim, Road widening issues, FTL Land Issue , Assigned Land Issue or any other Govt. Side Issues, Prior Agreements, Token Advances, Civil Issues, Neighbour Issues, Family Issues, Charge or Demand or any type of other issues on the aforesaid Property may intimate their objections in writing with relevant documents to contact me in below mentioned address within **TEN (10) DAYS** from the date of this publication or else my client will proceed with sale transaction and also Registering the above said Property in my client favour at concerned Registration Office, thereafter no claims of whatsoever nature shall not be entertained.

Sd/- S.VENKAT RAO, M.Com., LL.B., Advocate
Plot No. 1, Kondapur "X" Road, Serilingampally, Hyderabad,
Cell: 9848247466.

స్థాయి పెంచితే మెరుగైన వైద్యం

బొంరాస్‌పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

- ప్రతి రోజూ పీహెచ్‌సీకి వందమందికి పైగా రోగులు
- ప్రస్తుతం అందుబాటులో ఆరు పడకలు మాత్రమే
- విధుల్లో ఒక వైద్యుడే..గైనకాలజిస్టు లేక ఇబ్బందులు
- 30 పడకల స్థాయికి పెంచాలని సీఎంకు స్థానికులు వినతి

బొంరాస్‌పేట, ఆగస్టు 2: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) స్థాయిని పెంచి రోగులకు మరింత మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు. మండలంలోని వివిధ గ్రామాలు, గిరిజన తండాల నుంచి ప్రతిరోజూ పీహెచ్‌సీకి వంద మందికిపైగా రోగులు వైద్యం కోసం వస్తుంటారు. పీహెచ్‌సీలో ప్రస్తుతం ఆరు పడకలు మాత్రమే ఉన్నాయి. స్థాయిని 30 పడకలకు పెంచాలని ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం ఆరోగ్య కేంద్రంలో ఒక వైద్యుడు మాత్రమే ఉన్నారు. గైనకాలజిస్టు లేకపోవడంతో మహిళలు తమ ఆరోగ్య సమస్యలను చెప్పుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. గైనకాలజిస్ట్ లేకపోవడంతో వీరంతా ప్రైవేటు దవాఖానాలను ఆశ్రయిస్తున్నారు. మహిళా డాక్టర్‌ను నియమిస్తే మహిళలకు ఎంతో ఉపయోగం కలుగుతుంది. పీహెచ్‌సీని అప్‌గ్రేడ్ చేయడం వల్ల ఇద్దరు వైద్యుల నియామకం జరుగుతున్నది. దీనివల్ల 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండి రోగులకు వైద్య సేవలు అందించే అవకాశం ఉంది. బొం రాస్‌పేట మండలంలో ఎక్కువగా గ్రామీణ జనాభా ఉన్నది. దీనికి తోడు ఎక్కువగా గిరిజన తండాలు ఉన్నాయి.

వీరంతా మెరుగైన వైద్యం కోసం, చిన్న చిన్న ఆపరేషన్ల కోసం పరిగి, తాండూరు పట్టణాల్లోని ప్రైవేటు దవాఖానాలకు వెళ్తుంటారు. సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి బొంరాస్‌పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిని పెంచి రోగులకు మరింత మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సదానందరెడ్డి

పరిగి, ఆగస్టు 2 : పార్లమెంటు ఎన్నికల్లో సాధించిన విజయ పరంపరను స్థానిక సంస్థలలోను కొనసాగించి సత్తా చాటాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సదానందరెడ్డి సూచించారు. శుక్రవారం పరిగిలో మండల బీజేపీ అధ్యక్షుడు జి.శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షత మండల బీజేపీ కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సదానందరెడ్డి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో ప్రజలు బీజేపీని ఆదరించారని, పరిగి మండలంలో ఘనంగా ఓటు శాతం పెరిగిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఇదే విధంగా ఓటు శాతాన్ని కాపాడుకుంటూ మెజారిటీ స్థానాలు సాధించాలని చెప్పారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లడం ద్వారా పార్టీకి మరింత ప్రజాదరణ తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు జి.శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మిట్ట పరమేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర ఒబిసి మోర్చ ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచందర్, జిల్లా కార్యదర్శి పెంటయ్యగుప్త, జిల్లా ఉపాధ్యక్షుడు రాముయాదవ్, అసెంబ్లీ కన్వీనర్ నరసింహ, నాయకులు టీవీ నర్సింహులు, జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

కొడంగల్, ఆగస్టు 2: మున్సిపల్ పరిధిలోని పాతకొడంగల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు క్రాంతికుమార్ ఉపాధ్యాయురాలు సంధ్యలను శుక్రవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిండ్రులు మాట్లాడుతూ గతంలో పాఠశాలకు కేవలం 18 మంది విద్యార్థులు మాత్రమే వచ్చేవారని క్రాంతికుమార్, సంధ్యల కృషి ఫలితంగా ప్రస్తుతం 65మంది విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. అటువంటి ఉపాధ్యాయులు నేడు బదిలీపై వేరే పాఠశాలకు వెళ్లడం చాలా బాధగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

ధారూరు,ఆగస్టు 2: మండల పరిధిలోని అవుసుపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్, ఉపాధ్యాయులు అనురాధ, సరళను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వప్న మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ సుదర్శన్ గ్రామస్తులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

బషీరాబాద్: ఆగస్టు, 2 : గ్రామ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని బషీరాబాద్ తహసీల్దార్ వెంకటేశ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అల్లాపూర్ (బీ) గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామం పరిశుభ్రంగా ఉండాలంటే, ప్రతి ఒక్కరూ శుభ్రత పాటించాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పాడేయకూడదన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో, రోడ్లపై చెత్తను వేయరాదన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఇదేనా ప్రజాపాలన !

ముందస్తు అరెస్టులు దుర్మార్గం

పోలీసుల అదుపులో వెంకటేశం యాదవ్‌ను

మాజీ సర్పంచ్‌లను అరెస్ట్ సేసిన దోమ పోలీసులు

బంట్వారం, (కోట్‌పల్లి) అగస్టు 2 : గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించడం లేదని, ప్రభుత్వం నిధులు మంజారు చేయాలని అడిగేందుకు వెళుతున్న సర్పంచులను ముందస్తు అరెస్టులు చేయడం దుర్మార్గమని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశం యాదవ్ మండిపడ్డారు. శుక్రవారం కోట్‌పల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తమ బిల్లులు నెలలు గడుస్తున్నా రాకపోవడంతో బతుకులు ఛిద్రమయ్యాయని చెప్పారు. లక్షలాది రూపాయలు వెచ్చించి గ్రామాలను అభివృద్ధి చేస్తే తమకు మిగిలిందిగుండు సున్నా అని వాపోయారు. తమకు చెల్లించాల్సిన బిల్లులను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

దోమ: గ్రామాల్లో చేపట్టిన అనేక అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించాలని కోరుతూ రాష్ట్ర సచివాలయం ముందు శుక్రవారం చేపట్టిన నిరసన కార్యక్రమానికి హైదరాబాద్ వెళుతున్న దోమ మండల మాజీ సర్పంచ్‌లను పోలీసులు మండల కేంద్రంలో అడ్డుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో దోమ మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రాజిరెడ్డి, దాదాపూర్ మాజీ సర్పంచ్ కృష్ణముదిరాజ్, మల్లేపల్లి మాజీ సర్పంచ్ దొడ్ల అంజిలయ్యలు ఉన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిల్లులు ఇవ్వాలని నిరసనకు వెళుతున్న తమను అరెస్టు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. నిరసన తెలుపనీయకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. దోమ మండల పరిదిలోని 36 గ్రామ పంచాయతీల్లో దాదాపుగా మూడు నుంచి నాలుగు కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులు ఉన్నాయని ప్రభుత్వం స్పందించి తమ బిల్లులను చెల్లించాలని కోరారు.

పంటలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

రైతులతో చర్చిస్తున్న వ్యవసాయ సంచాలకులు లక్ష్మీకుమారి

దోమ,ఆగస్టు 2: సాగు చేస్తున్న పంటలను రైతులు విధిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని పరిగి వ్యవసాయ సంచాలకులు లక్ష్మీ కుమారి అన్నారు.శక్రవారం దోమ మండల పరిధిలోని దాదాపూర్ రైతు వేదిక ను సందర్శించిన ఆమె రైతులతో సమావేశమై రైతు రుణమాఫీ గురించి చర్చించి వారి సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం ఆమె రైతులతో కలిసి పంట పొలాలను సందర్శించి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో చెన్నయ్య పాల్గొన్నారు.

పోరాట యోధుడు మందకృష్ణ మాదిగ

వికారాబాద్ ఆగస్టు 2: జాతి హక్కులకై జీవితాన్ని త్యాగం చేసి పోరాట యోధుడు మందకృష్ణ మాదిగ అని బీజేపీ వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు తెలిపారు. శుక్రవారం విజయోత్సవ ర్యాలీని వికారాబాద్ పట్టణంలో విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిప్పుల దండోర గుండెల చప్పుడు ఢిల్లీకి వినిపించిన ఘనత మందకృష్ణ మాదిగకు దక్కుతుందని తెలిపారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తీసేస్తారు అని తప్పుడు ప్రచారం చేసిన కాంగ్రెస్ కు ఈ చరిత్రాత్మకమైన నిర్ణయం చెంపపెట్టు లాంటిదన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రాజ్యాంగ స్ఫూర్తిని ముందుకు తీసుకు వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు శ్రీకాంత్ రెడ్డి, బంద్యయ్య, యువ నాయకులు రాజు, రమేశ్, శ్రీనివాస్, మొల్లప్ప, జనార్ధన్, గోవర్ధన్, అరవింద్ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏజీపీకి ఘన వీడ్కోలు



పరిగి, ఆగస్టు 2 : పరిగి కోర్టులో ఏజీగా పనిచేసిన వెంకట్‌రెడ్డికి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానం నిర్వహించారు. 2022 ఆగస్టు 10వ తేదీ నుంచి శుక్రవారం వరకు బి. వెంకట్‌రెడ్డి పరిగి కోర్టులో ఏజీపీగా విధులు నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం వెంకట్‌రెడ్డిని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.శ్రీనివాస్‌యాదవ్, కార్యదర్శి భక్తకుమార్, ఉపాధ్యక్షుడు ఇబ్రహీంగౌస్, న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షుడు జి.కృష్ణారెడ్డి, సీనియర్ న్యాయవాదులు లింగం, దామోదర్‌రెడ్డి, ఆనంద్‌గౌడ్, దయాకర్‌రెడ్డి, పి.శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌యాదవ్, వెంకట్‌రాములు, గౌస్ పాష, కైసర్‌పాష, శ్రీశైలం, ఇతర న్యాయవాదులు సన్మానించారు.

అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

పరిగి, ఆగస్టు 2 : పరిగి మండలం జాఫర్‌పల్లిలోని మోడల్ స్కూల్, కాలేజ్‌లో ఖాళీగా ఉన్నటువంటి పీజీటీ గణితం, పీజీటీ భౌతిక శాస్త్రం బోధించేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్.యాదయ్య పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్ట్‌లలో పీజీతోపాటు బీఈడీ పూర్తిచేసి టెట్ అర్హత కలిగి ఉన్నవారు ఈనెల 3వ తేదీ ఉదయం 10 గంటలకు పూడూరు మోడల్ స్కూల్‌లో నిర్వహించే డెమో, ఇంటర్వ్యూకు సంబంధిత సర్టిఫికెట్‌లతో హాజరుకావాలని ఆయన కోరారు. వివరాలకు ఫోన్ నెంబర్ 9000278284లో సంప్రదించాల్సిందిగా సూచించారు.

ఆటో బోల్తా, నలుగురికి గాయాలు

పరిగి, ఆగస్టు 2 : కుక్కను తప్పించబోయి ఆటో బోల్తా పడడంతో డ్రైవర్‌తోపాటు ముగ్గురు చిన్నారులకు గాయాలయ్యాయి. పరిగి మండలం గడిసింగాపూర్ గ్రామ సమీపంలో ఈ ప్రమాదం శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే పరిగి పట్టణంలోని మదర్సా స్కూల్ నుంచి 12 మంది విద్యార్థులతో బొంరాస్‌పేట్‌కు బయలుదేరిన ఆటోకు గడిసింగాపూర్ గ్రామ సమీపంలో కుక్క అడ్డు రావడంతో డ్రైవర్ తప్పించబోయి ఆటో బోల్తా పడింది. ఈ సంఘటనలో ఆటో డ్రైవర్ బాబయ్య, విద్యార్థులు షాహిస్తా(10), ముస్తాఫా(10), అబ్రార్(9)లకు గాయాలయ్యాయి. వారిని వెంటనే పరిగి ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేశారు. వారిలో ఇద్దరికి చేయి ఫ్రాక్చర్ అవగా మరో ఇద్దరికి గాయాలయ్యాయి.

విద్యార్థి అదృశ్యం..

కులకచర్ల, ఆగస్టు 2 : విద్యార్థి అదృశ్యమైన ఘటన కులకచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ అన్వేశ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కులకచర్ల గ్రామానికి చెందిన శివని గణేశ్ (18) తాండూరులోని గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. జూలై 20న కులకచర్ల గ్రామానికి వారి ఇంటికి వచ్చాడని, తిరిగి 31వ తేదీన కళాశాలకు వెళతానని ఇంట్లో చెప్పి వెళ్లాడని, సాయంత్రం వరకు కళాశాలకు గణేశ్ వెల్లకపోవడంతో కళాశాల నుంచి వారి ఇంటికి ఫోన్ చేసి రాలేదని తెలిపారు. దీనితో బంధువులదగ్గర వెతికినా ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు శుక్రవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యార్థులకు న్యాయం చేయాలి

కులకచర్ల, ఆగస్టు 2: ప్రభుత్వం విద్యార్థులకు సంపూర్ణ న్యాయం చేయా లని గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని గిరిజన విద్యార్థి సంఘం ప్రాంతీయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేకంగా గిరిజన ఆశ్రమ పాఠశాల, గురుకుల పాఠశాలలో అర్హత కలిగిన అధ్యాపకులను నియమించి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. సరిగ్గా విద్యార్థులకు విద్యాబోధన చేసే అధ్యాపకులు లేకపోవడం బాధాకరమని, ఉన్నతా ధికారులు త్వరలోనే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి అర్హత కలిగిన అధ్యాపకులను నియమించాలని అప్పుడే విద్యార్థులకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

కులకచర్ల ఆర్ఐ గా రవీందర్ చారి

కులకచర్ల, ఆగస్టు 2: కులకచర్ల ఆర్ఐ గా రవీందర్ చారి తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. బొంరాస్‌పేట్ మండలం నుంచి బదిలీల్లో భాగంగా కులకచర్ల మండలానికి బదిలీ పై వచ్చారు. కాగా శుక్రవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. కులకచర్ల లో ఆర్ఐగా డిప్యుటేషన్ లో పనిచేస్తున్న ఖాజా తిరిగి కులకచర్ల కు తాండూరు నుంచి బదిలీ పై వచ్చారు. దీనితో కులకచర్ల మండలంలో ఇద్దరు ఆర్ఐ లు అయ్యారు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

కొండాపూర్‌లో రికార్డులను పరిశీలిస్తున్న తాండూరు డీఎల్పీవో శంకర్ నాయక్

పెద్దేముల్, ఆగస్టు 2 : పంచాయతీ కార్యదర్శులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని తాండూరు డీఎల్పీవో శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మన్సాన్‌పల్లి, మదనంతాపూర్, మారేపల్లి తండా, కొండాపూర్, రేగొండి, రుక్మాపూర్ గ్రామాలను సందర్శించి పారిశుధ్య పనులు, వన నర్సరీలు, కంపోస్టు షెడ్డులు, వైకుంఠ ధామా లను పరిశీలించారు. అదే విధంగా ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని గ్రామాల్లో తప్పకుండా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారేపల్లి తండా, మన్సాన్‌పల్లి, మదనంతాపూర్ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండి సమయపాలన పాటించడం లేదన్నారు. వారి పైన జిల్లా కలెక్టర్, డీపీవోకు రిపోర్టు పంపనున్నట్లు తెలిపారు. ఆయప వెంట మండల పంచాయతీ ఆఫీసర్ రతన్ సింగ్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

క్రమశిక్షణతో ఉన్నతంగా ఎదగాలి

విద్యార్థులకు నోట్‌బుక్‌లను పంపిణీ చేస్తున్న శుభప్రద్ పటేల్ యువసేన సభ్యులు

పెద్దేముల్, ఆగస్టు 2 : కళాశాల విద్యార్థులు ఉన్నతంగా చదువుకొని జీవితంలో గొప్పగా స్థిరపడాలని శుభప్రద్ పటేల్ యువసేన సభ్యుడు భాను అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు ఎన్.శుభప్రద్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు నోట్ బుక్‌లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు సెల్‌ఫోన్ మాయాజాలానికి,చెడు వ్యసనాలకు, ఇంటర్నెట్ మాయాజాలానికి దూరంగా ఉంటూ కష్టపడి క్రమశిక్షణతో చదువుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.నర్సింహులు, శుభప్రద్ పటేల్ యువసేన సభ్యులు చందు, ఛావుష్ భాయ్, గయాజ్, పడగాళ్ల రవి, కళాశాల సిబ్బంది కృష్ణయ్య, జమీల్, శ్రీనివాస్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం స